www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 12 ఆగస్టు 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ కవాతు

ప్రజాశక్తి-నెల్లూరు : స్వాతంత్య్ర దినోత్సవం రోజు పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో పోలీసులు నిర్వహించే కవాతును (ప్రాక్టీస్ పెరేడ్) ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పర్యవేక్షించారు. శుక్రవారం పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో పోలీసు సిబ్బంది (సివిల్, ఏఆర్, హోం గార్డ్స్) కవాతును వీక్షించి వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. పోలీసు సిబ్బంది కవాతును పర్యవేక్షించిన ఎస్‌పి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు మరింత ధీటుగా పోలీసు పేరేడ్ ప్రదర్శన ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ సంక్షేమ దివాస్ ను నిర్వహించారు. సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి పరిస్థితులలోనూ కోపోద్రిక్తులు కావద్దు. ఓపికగా, ప్రశాంతంగా ఫిర్యాదుదారులతో మాట్లా డుతూ, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అడిషనల్ ఎస్‌పి (క్రైమ్స్),(ఎఆర్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం మంచినీరు ఇవ్వలేదా..?

- టిడ్కో బకాయిలు రద్దు చేసి, ఇళ్లుపంపిణీ చేయండి
- 18న కలెక్టరేట్ ముట్టడిస్తాం
- బిజెపికి ఎందుకు మద్దతిచ్చారో చెప్పండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ఆర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"ప్రభుత్వం ప్రజలకు కనీసం మంచినీరు ఇవ్వలేదా..?..దోమలు నివారణ చర్యలు తీసుకోలేరా...? కలుషిత నీటితో ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..? అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నెల్లూరునగరంలోని బాలాజీ నగర్‌లో శుక్రవారం ప్రజాపోరుయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెల్లూరు నగరంలో ప్రజలకు కనీసం మంచినీరు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ప్రజలు నీరు కొనుక్కొని తాగాల్సి వస్తుం దన్నారు. కలుషిత నీటితో వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరుయాత్ర దిగ్విజయంగా సాగుతుందని ఆయా రాకల ఇబ్బం దులు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 18న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను పంపిణీ చేయలేదని, పేద ప్రజలు బ్యాంకు రుణాలు, అప్పులు చేసి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసి, పేదలకు ఇళ్ల పంపిణీ చేయాలన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇళ్ల పంపిణీ జరగలేదని, ప్రజలు తెచ్చుకున్న బ్యాంకు రుణాలు, అప్పులకు వడ్డీలు కట్టుకునే పరిస్థితులో లేరన్నారు. టిడ్కో ఇళ్ల కోసం తీసుకున్న రుణాలను రద్దు చేయాలని, ఇళ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమం పేరుతో అభివృద్ధి , మౌలిక సదుపా యాలను గాలికొదిలేశారన్నారు. రాష్ట్రంలోని ఏ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గుంతలతో జనం ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రజా పోరు యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

దోమలతో ప్రజలు అనేక రకాల జబ్బులతో బాధప డుతున్నారన్నారు. తాము సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్నాం, అంతా మారిపోతుందని గొప్పలు చెబుతున్నారన్నారు. చేయడానికి పనిలేక, వేతనం సరిగా రాక, ఆదాయం పెరగక, మీరిచ్చిన అరకొర సంక్షేమంతో కుటుంబం అంతా బతికేస్తుందా అని ప్రశ్నించారు. సంక్షేమం ప్రజల అభివృద్ధికి ఉపయోగపడాలని, తప్ప, అప్పులు చేయడానికి ఒప్పుకోమన్నారు. నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఏం కొని , తినే పరిస్థితులు లేవన్నారు. అన్నీ ఇంటికి వస్తున్నాయని చెబుతు న్నారని, విద్యుత్ చార్జీలు పేదలకు భారంగా మారుతున్నాయన్నారు. రెండు వందలు బిల్లు వస్తే, ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో 2015 నుంచి ఉపయోగించిన దానికి బిల్లులు ఇస్తున్నారన్నారు. అప్పుడప్పుడు డీజిల్, బొగ్గులకు చెల్లించామని, ఇప్పుడు చెల్లించాలని చెబుతున్నా రన్నారు. ఈ డబ్బు అంతా ఎవరికి దోచిపెడుతున్నారో చెప్పాలన్నారు. విద్యుత్ కంపెనీలకు దోచిపెడుతున్నారన్నారు. ఈ రంగంలో వస్తున్న ఆదాయం చూసుకొని జల, వాయు, పవన, సోలార్ విద్యుత్ పేరుతో బడా వ్యక్తులు ఈ రంగంలోకి వస్తున్నారన్నారు. విద్యుత్ కార్మికులు ఆందో ళనకు సిద్ధమవుతు న్నారన్నారు. ఏ హక్కు ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తుందన్నారు. పేదలు, సంపన్నులకు జరుగుతోన్న ఉద్యమం అని చెబుతోన్న జగన్ ఎవరి పక్షమో చెప్పాలన్నారు. మోడీకి లొంగిపోయి అదానీ చేతిలో పెడుతున్నారన్నారు. ప్రజా ప్రయోజనం కోసం కాకుండా జగన్ సొంత ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతోందన్నారు. పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వానికి ఎందుకు సపోర్టు చేశారో చెప్పాలన్నారు. దేశవ్యాపితంగా మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ మొదటి వారంలో ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, నుంచి జిల్లా స్థాయివరకు ఆందోళనలు నిర్వహిస్తా రన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తదిరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సహాయక సంఘా లలోని అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించాల్సిన రూ.1,353 కోట్ల వడ్డీని బ్యాంకు ఖాతాల్లో బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం కోనసీమ జిల్లా అమలాపురంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఎం హరి నారాయణన్, డిఆర్డిఏ, మెప్మా పిడీ లు సాంబశివా రెడ్డి, రవీంద్ర, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లాలోని 31,674 స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి 3 లక్షల 52 వేల మంది సభ్యులకు రూ. 40.26 కోట్ల మెగా చెక్కును, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 10,295 స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి 1,05,305 మంది సభ్యులకు రూ.16.62 కోట్ల మెగా చెక్కును కలెక్టర్ హరి నారాయణన్, లబ్ధిదారులకు అందచేశారు.

సచివాలయంలో తనిఖీ

నెల్లూరు :స్థానిక 26/1 టీచర్స్ కాలనీ, 26/2 చంద్రమౌళి నగర్, 26/3 రెవెన్యూ కాలనీ, 27/2 ఓల్డ్ గిరిజన కాలనీ సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని తనిఖీ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు.

టిడ్కో గృహాలు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :కొత్తూరు ఎన్‌జిఒ కాలనీలో స్థలాలను ఆక్రమించుకుని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిర్వాసితులకు అర్హతలను బట్టి నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో ఇళ్లను కేటాయించే అంశాన్ని పరి శీలించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రాంతంలోని ఆక్రమణలను కమిషనర్ అధి కారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.

ఆక్వా రంగాన్ని ప్రోత్సహించాలి : కాకాణి

నెల్లూరు :ఆక్వా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో 3వ సీ ఫుడ్ ఫెస్టివల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం సీ ఫుడ్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యంగా జీవించేందుకు ప్రోటీన్లు కలిగిన సముద్ర ఉత్పత్తుల ఆహారాన్ని తీసు కోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఫిష్ ఆంధ్ర పేరుతో అవుట్లెట్లను ఏర్పాటుచేసి మత్స్య సంపద విక్రయాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.. దేశంలోనే రొయ్యల ఉత్పత్తిలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రదర్శనశాలల్లో వివిధ రకాల చేపలు, రొయ్యలు, పీతల ప్రదర్శన, ఆహారపదార్థాలు ఆకట్టుకు న్నాయి. మంత్రితోపాటు జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ స్టాళ్లను సందర్శించి, వివరాలు

ఫిష్ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

అడిగి తెలుసుకున్నారు. మత్స్య ఉత్పత్తులు అధికంగా అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగం చాలా తక్కువగా ఉందని, ఉత్పత్తితోపాటు వినియోగం కూడా పెరగాలని ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఆప్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు మాట్లాడారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, మెరైన్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఎల్ డి ఏ చైర్మన్ విజయ్ కుమార్, భూమి ఆర్గానిక్స్ ఎండి రఘురాం, ఎన్ ఎఫ్ డి బి సీనియర్ ఎగ్జిక్యూటివ్ భార్గవి, సభ్యులు పోలయ్య, నాబార్డ్ డీడీఎం రవి సింగ్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి ఉన్నారు.

అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు

మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి-ఉలవపాడు : ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న రీసెర్వేల్లో పేద రైతులకు అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ అమ్ముకునే విధంగా హక్కు పత్రాలను జగనన్న ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ధర్మనా ప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బద్దిపూడిలో కూనం రాఘవరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి గృహంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడారు. ఆయన ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో ఏ పంటలు వేస్తున్నారు, నీటి వనరులు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో ఎలాంటి పత్రాలు లేకుండా హక్కుదారుడు గలిగిన వారికి రెవెన్యూ రీ సర్వేలో పూర్తి హక్కులు కల్పిస్తూ అమ్ముకునే విధంగా సమాజంలో నీ తాలుక ఆస్తి హక్కు పత్రాలను అందజేస్తున్నట్లు ఆయన

తెలిపారు. ఈ సంర్భంగా పలువురు ఆయనకు సమస్యలను వివరించారు. మండలంలోని రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద బద్దిపూడి గ్రామ వాసులు కూనం బ్రదర్స్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభి మానులు, కందుకూర్ సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికా,డిఎస్పి రామచంంద్ర మంత్రికి స్వాగతం పలికారు. ఆయన వెంట కావలి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కందుకూరు డిఎస్పి.... ఉలవపాడు గుడ్లూరు ఎస్ఐలు, తహాశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య ,బద్దిపూడి సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి, కూనం రాఘవరెడ్డి ఉన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు :పేద, బలహీన వర్గాల మహిళలకు చేయూతనందించడం, వారు ఆర్థికంగా నిలదొక్కుకోనేందుకు వీలుగా కందుకూరులో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్‌కు రెండు నెలల చొప్పున నిరంతరంగా ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి పేరుతో ఇలాంటి కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నారనిన్నారు. అదే స్ఫూర్తితో కందుకూరు నియోజకవర్గంలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.వివరాలకు 74168 49222 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని నాగేశ్వరరావు సూచించారు.

14న ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు :ఈనెల14న కందుకూరులోని శ్రీ గాయత్రీ విద్యా పరి షత్ డిగ్రీ కాలేజీ లో కాంపస్ డ్రైవ్ జరుగుతుందని కరస్పాండెంట్ సిహెచ్ రామ కష్ణారావు తెలిపారు. కళాశాలకు గ్లోబల్ రెండు కంపెనీ లు వస్తున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి కాలేజీలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల డిగ్రీ చదివిన విద్యార్థులు 13తేదీ లోపల కళాశాలలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాలేజీ కరెస్పాండంట్ సిహెచ్ రావు ,కాలేజీ డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ కాలేజి ప్రిన్సిపాల్ పి శ్రీనివాస రావు కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డి అక్ష రాజ్ తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఎస్‌పి డాక్టర్ కె తిరుమ లేశ్వర రెడ్డి శుక్రవారం తోటప ల్లిగూడూరు పోలీసు స్టేషన్ ఆ కస్మిక తనిఖీ చేశారు. అయన పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉం చుకోవాలని, పచ్చదనంతో కూ డిన మొక్కలను పెంచాలని సి బ్బందికి సూచించారు. అనం తరం కంపారేటివ్ క్రైం చార్ట్, స్టేషన్ మ్యాప్ తో పాటు రిసె ప్షనిస్ట్ రూమ్, రికార్డును పరిశీ లించి నమోదు చేసిన ఫిర్యా దుదారుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. జనరల్ డైరీ, పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్, స్టే షన్ అధికారులు సి బ్బంది పని తీరులపై ఎస్పీ తి రుమలేశ్వర్ రెడ్డి అనుమానా స్పద మరణాలు, రోడ్డు ప్రమా దాలు, కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులలో సత్వరమే స్పందించాలని ఆదేశించారు. కృష్ణపట్నం సిఐ వెంకట్ రెడ్డి, ముత్తుకూరు ఎస్ ఐ శివకష్ణా రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 12తేదీన శనివారం ఉదయం 9:00 గంటల నుంచి 03:30 గంటల వరకు కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ ఫీడర్‌లో మాచవరం రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ మార్చనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ కందుకూరు టౌన్ ఎఇ టివి నరసింహం తెలిపారు. పామూరు బస్టాండ్,ఆంధ్రాబ్యాంక్ ఏరియా, సింహాద్రి నగర్, కొత్త కుమ్మరి పాలెం, ఎర్ర వడ్డీపాలెం ,ప్రశాంతినగర్, గాయత్రీ నగర్ ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని కోరారు.

చాకిచర్లలో 'నా భూమి -నా దేశం'

ప్రజాశక్తి-కందుకూరు : ఆజాదికా అమత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు ఉలవపాడు మండలం చాగిచర్ల సచివాలయంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ ఎల్. చెంచమ్మ పాల్గొన్నారు.నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో శిలాఫలకు నిర్మాణం, మట్టి సేకరణ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సైబాలాజీ రెడ్డి, గ్రామ సర్పంచ్, జడ్పిటిసి, సభ్యులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చెమిడిదెపాడులో పదేళ్లపాటు పనిచేసి ఇటీవల బదిలీలలో భాగంగా ఉలవపాడు మండలం వీరేపల్లి పాఠశాలకు వెళ్లిన యన్‌వి మల్లికార్జున రావుని శుక్రవారం సాయంత్రం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు 7, వేల విలువ చేసే మల్టీ స్పీకర్ అందజేశారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ ఉన్నారు.

ఎసిబి వలలో పంచాయతీ కార్యదర్శి

ప్రజాశక్తి-కొడవలూరు

ఎసిబి వలలో కొడవలూరు మండలం, యల్లాయపాళెం పంచాయతీ కార్యదర్శి చిక్కుకున్నారు. ఎసిబి అధికారుల సమాచారం మేరకు..కొడవలూరు మండలం, యల్లాయపాలెం పంచాయతీ కార్యదర్శి జానకిరామయ్యను శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఎం.రవిశంకర్ ఇంటి ప్లానింగ్ అప్రూవల్, ఎన్‌ఓసీ కోసం జానకిరామయ్య రూ.20 వేలు, ఒక కంప్యూటర్ ప్రింటర్‌ను లంచంగా అడిగారు. దీంతో బాధితుడు రవిశంకర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు యల్లాయపాలెం పంచాయతీ కార్యాలయంపై శుక్రవారం సాయంత్రం దాడులు చేశారు. పంచాయతీ కార్యదర్శి జానకిరామయ్యకు బాధితుడు రూ.20 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడ్డ జానకిరామయ్యను ఏసీబీ అధికారులు రెండు గంటల పాటు విచారించారు. పలు అవినీతి చర్యలకు పాల్పడినట్లు విచారణలో నిందితుడు అంగీకరించినట్లు సమాచారం. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జానకిరామయ్యను అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయ స్థానంలో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ జిఆర్ఆర్.మోహన్ వెల్లడించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా టోల్ ఫ్రీ నంబర్ 14400కు ఫిర్యాదు చేయాలని డిఎస్‌పి కోరారు. ఈ దాడులలో డిఎస్‌పితోపాటు ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు అధికారులు జీఎల్.శ్రీనివాసరావు, కిరణ్, ఆంజనేయరెడ్డి, ఎఎస్ఐ సురేష్, కానిస్టేబుళ్లు వంశీ. కిరణ్, మాలకొండయ్య, నరసింహ, అన్నపూర్ణలు ఉన్నారు. బాదితుల ఫిర్యాదు: ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి జానకిరామయ్యను లంచం తీసుకొంటుండగా పట్టుకొన్న విషయం గ్రామస్తులకు తెలియడంతో పంచాయతీ కార్యాలయానికి పలువురు బాధితులు చేరుకున్నారు. జానకిరామయ్యపై పలు

పటుబడ్డ పంచాయతీ కార్యదర్శి

ఫిర్యాదులు చేశారు. ప్రతీ చిన్న పనికీ లంచం డిమాండ్ చేస్తారని, లేనిపక్షంలో అనవసర నిబంధనల పేరుతో ఇబ్బంది పెడతారని ఏసీబీ అధికారులకు తెలిపారు. అవినీతి అధికారిని పట్టుకోవడం పట్ల అందరూ హర్షిస్తున్నామని వివరించారు. గ్రామంలో ఎవరిని విచారించినా కార్యదర్శి జానకిరామయ్యపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని డిఎస్పి పేర్కొన్నారు..

వసతి గృహంలో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు

నగరంలోని కొండాయపాలెం గేటు సమీపంలోని అనాథ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఎం హరి నారాయణన్ సందర్శించారు. శుక్రవారం వసతి గృహంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్ రాజు ఆధ్వర్యంలో వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో సమకూర్చిన 15 మంచాలు, దుప్పట్లు, దిండ్లు, వాషింగ్ మిషన్ ను కలెక్టర్ అందజేశారు. గదుల్లో లైటింగ్ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఎస్ రాజు తెలిపారు.కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. వారికి అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచి కార్యక్రమాన్ని చేపట్టిన చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్ రాజును, వారి సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ శాఖల్లోని అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తి కలిగించేలా కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు. సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, సిపిఓ సాలెం రాజు, సిపిఓ కార్యాలయ అధికారులు ఎస్ వి శ్యాం కుమార్,



సిహెచ్ మధుసూదన్ రావు, టి లక్ష్మీనరసింహం, ఏ శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసులు, మహాలక్ష్మి, శోభారాణి, సామ్రాజ్యం, ముజహర్ అహ్మద్, ఏ ఎస్ ఓ లు, వార్డెన్ శివరాం ఉన్నారు.

అసత్య ఆరోపణలు సరికాదు : టిడిపి

ప్రజాశక్తి -పొదలకూరు :మాజీ మంత్రి సోమిరెడ్డిపై అసత్య అరోపణలు చేస్తే సహించబోమని టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు పేర్కొన్నారు. మండలంలోని ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో అరాచకాలు, దౌర్జన్యాలు చేసి, అక్రమ కేసులు పెట్టి ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నది వైసిపి వారేనని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి ప్రాంతీయ కార్యాలయంలో ఆయన పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు,నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఇటీవల నావూరుపల్లిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో సోమిరెడ్డి పాల్గొన్నారని, అప్పుడు స్వచ్ఛందంగా నాలుగు కుటుంబాల వారు నేదురుపల్లి మాజీ సర్పంచ్ వెంకటరత్నం పార్టీలో చేరారని తెలిపారు.అదేరోజు టిడిపిలో చేరిన వారిని భయపెట్టి, బెదిరింపులు గురిచేసి ఇద్దరిని తిరిగి వైసిపిలో చేర్చుకున్నారన్నారు. ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో దొంగతనం కేసులు, తప్పుడు కేసులు పెట్టి టిడిపి సానుభూతిపరులను జైలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, పులిపాటి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వెంకటరత్నం నాయుడు,బోగోలు భాస్కర్ రెడ్డి, కష్ణ యాదవ్, సురేష్ యాదవ్, కర్లం రవీంద్ర నాయుడు, అలుపూరు శ్రీనివాసులు, కొంగి వెంకట రవ ణయ్య, ఆదాల మురళి, బ్రహ్మదేవి చంద్రశేఖర్,డేగ హరి నారాయణ తదితరులు ఉన్నారు.

స్వర్ణాల చెరువు అభివృద్ధికి చర్యలు

నెల్లూరు :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు "రివర్ ఫ్రంట్ డెవెలెప్మెంట్" కార్యక్ర మంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు అభివద్ధికి తగిన ప్రతిపా దనలను సిద్ధం చేయాలని ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అస్సెట్ మనేజ్మెంట్ లిమిటెడ్ (ఏ.పి.యు.ఐ.ఏ.ఎమ్.ఎల్) చీఫ్ ఆర్కిటెక్ట్ కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఎ .యస్ లు అధికారులకు సూచించారు. స్థానిక స్వర్ణాల చెరువు నెక్లెస్ రోడ్ తీర ప్రాంతంలో ఏ.పి.యు.ఐ. ఏ.ఎమ్.ఎల్, నగర పాలక సంస్థ ఇంజి నీరింగ్ విభాగం అధికారులతో కలిసి వారు శుక్రవారం పర్యటించారు. నగర పాలక సంస్థ ఇంజి నీరింగ్ విభాగం ఎస్ఇ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఉలవపాడు :గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా శుక్రవారం ఉలవపాడు మండలం పెద్దపట్టపాలెంలో ఐదో రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ మానుగుంట మహేందర్ రెడ్డి పాల్గొని ఇంటిని తిరిగి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు అర్హులయిండి రానివారికి పథకాలు అందేటట్లు చూడాలని అధికారులకు పేర్కొన్నారు. ఎంపిడిఒ చెంచమ్మ, తహాశీల్దార్ బ్రహ్మయ్య, ఎస్ఐ బాలాజీ రెడ్డి, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచి రాయల్ జై రావు ఎంపిటిసి అరుణమ్మ, జెడ్పిటిసి అరుణ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని మొగుల్లూరు కేజీబీవీ బాలికల పాఠశాలలో చదువుతున్న 208 మంది విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మాత్రలు అందజేశారు. డాక్టర్ మారుతీ రావు విద్యార్థులకు నేరుగా మాత్రలు దగ్గరుండి మింగించారు. ఆయన మాట్లాడుతూ నులిపురుగు నివారణ మాత్రలు క్రమం తప్పకుండా ఆరు నెలలకు ఒకసారి సేవించాలన్నారు. మండలంలో మొత్తం 61 అంగన్వాడీ కేంద్రాలలో 1388 మంది చిన్నారులకి ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలలో అందజేసినట్లు తెలిపారు.

12న 'తాళ్లపాక' జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 12వ తేదిన తాళ్లపాక అన్నమాచార్యుల 614వ జయంతిని పురస్కరించుకొని వేడుకలను నిర్వహిస్తున్నట్లు తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ కమిటీ ముఖ్య సమన్వయకర్త తుంగ శివప్రభాత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం "లాయర్" వార పత్రికకార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

13న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్ స్థాపించి పదేళ్లు పూర్తి చేసుకోవడం, 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 13వ తేదీన ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎండి ఎస్.వి.రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నయ్ హాస్పిటల్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎస్.వి.రమేష్, డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ చెన్నయ్‌కి చెందిన 'మీనాక్షి డెంటల్ కళాశాల, వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. గ్రహణశూల, గ్రహణ మొర్రి, ముక్కువంకర, ముఖం వంకర, పెదవుల వంకర, చిరునాలుక చీలిక, దవడలు వంకర, తదితర సమస్యలతో పుట్టుకతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. ఈ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా నిర్వహించడంతోపాటు చెన్నయ్ వైద్యశాలలో ఆపరేషన్ చేయించుకొనేందు వచ్చే వారికి రవాణా ఖర్చులు, భోజన వసతి, మం దులు ఉచితంగా అందజేస్తా మన్నారు. వైద్యశిబిరానికి వచ్చే వారు తమ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫోటోను వెంటతెచ్చుకోవాలన్నారు. వివరాలకు 9399999990, 9399999951 నెం బర్లకు సంప్రదించాలని కోరారు. ఇన్‌ఫర్మేషన్ సెంటర్ మేనేజర్ అనిత ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మత్తు పదార్థాలకు విద్యార్థులు ఎంతో దూరంగా ఉండాలని కష్ణపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదాని వరల్డ్ స్కూల్ ఆవరణలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు దూరంగా ఉండి మంచి విద్యార్థులుగా మెలగాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఆదాని వరల్డ్ స్కూల్ ఆదాని విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల అవగాహనపై గత మూడు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిం చడంతో పాటు వ్యాసరచన పోటీలను నిర్వహి ంచారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహు మతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాని కష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, కష్ణపట్నం ఎస్సై అంజిరెడ్డి ,ముత్తుకూరు ఎస్ఐ శివ కష్ణారెడ్డి, అదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ, అదాని విద్యా మందిర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, షేక్ షఫీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బిఎంఆర్

ప్రజాశక్తి-కావలి : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు న్యూఢిల్లీలో కలిసి కావలి, బిట్రగుంట, జిల్లాలోని ఇతర రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలని రైల్వే మంత్రి దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాల్సిందిగా కోరారు. బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధి కోసం భారత రైల్వేస్‌లో బిట్రగుంట స్టేషన్‌కి చాలా చరిత్ర ఉందని, గతంలో బిట్రగుంటను "లిటిల్ ఇంగ్లాండ్"గా పిలిచేవారని తెలిపారు. అక్కడ 1800 ఎకరాల రైల్వే భూమి ఉన్నదని, ఆఫీస్ బిల్డింగులు, రైల్వే క్వార్టర్సు, మెయింటినెన్స్ డిపార్ట్మెంట్, నిరంతర నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, అధికారుల రెస్ట్ హౌసెస్, డ్రైవర్లు, గార్డుల రన్నింగ్ రూమ్స్, రైల్వే హెల్త్ యూనిట్, మొదలగు సౌకర్యాలు ఉన్నాయన్నారు. కనుక ప్రభుత్వం తాను పేర్కొన్న యూనిట్లను స్థాపిస్తే బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధికి సహాయపడటమే గాక, స్థానికంగా ఉపాధిని పెంచుతూ, స్థానిక అభివృద్ధికి దోహదపడుతూ రైల్వేల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. బీద మస్తాన్ రావు తెలియజేసిన సమస్యలను సావధానంగా ఆలకించిన గౌరవ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ, పైసమస్యలను అధికారులతో చర్చించి, తగిన రీతిలో పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. అందుకు మంత్రికి బిఎంఆర్ ధన్యవాదాలు తెలిపారు.

మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేసేందుకు నిర్మిస్తున్న జగనన్న లే అవుట్లలో గృహనిర్మాణ లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి నిర్మాణాలను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ డిఇ హరిగోపాల్, ఎంఎల్ఎ వ్యక్తిగత సహాయకులు షేక్ ఫరూక్ అలీతో కలసి నియోజకవర్గంలోని గృహ నిర్మాణశాఖ ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ సూచనల మేరకు ప్రతి లే అవుట్లో తప్పనిసరిగా ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నీరు, విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని, ప్రతి లే అవుట్ బోరు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. లే అవుట్లలో జరుగుతున్న గృహ నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా గృహ నిర్మాణాలకు అందజేసే సిమెంటు, ఇసుక, ఇనుముతో పాటు సామగ్రిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ఎఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు కె రవి, మహ్మద్ అబ్దుల్ జమీల్, సయ్యద్ కరిముల్లా, శరత్, వివేక్, ప్రకాశ్ తదితరులున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం సిఆర్‌పాలెం పంచాయతీ తాటితెల్లపాలెం కాండ్ర యువసేన ఆధ్వర్యంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. గ్రామ కాపులు వాయిల్.నాగరాజు, ప్రయోకావేరి.బాబు, ఆవుల.మోహన్ రావు, వాయిల.రామకృష్ణ మొదట కాండ్రలోని వీర ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు మాలేపాటి.బాలకృష్ణ, రవీంద్ర రెడ్డి సిద్ధు, ఎ.వైష్ణవి, కె.సింధురెడ్డి, సోదేపల్లి.అవినాష్, దంతవైద్య నిపుణులు కాంటూరి.దినకర్ తేజ, బోగోలు లలిత ల్యాబ్ సుబ్బారాయుడు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ ఉచిత శిబిరానికి వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 150 మందికి పైగా చికిత్సలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసి వారికి వైద్యులు సలహాలు సూచనలు అందజేశారని, వ్యాధి నిర్ధారణ, సకాలంలో వైద్యం అందక ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సామాన్యులకు వైద్య సేవలు అందించాలన్నదే కాండ్ర.సతీష్ నాయుడు యువసేనస్తం అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార నేత వాయిల.చిట్టిబాబు, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

దొంగ ఓట్లపై విచారించాలి

ప్రజాశక్తి-కావలి : కావలిలో అక్రమంగా నమోదైన 6వేల దొంగ ఓట్లని గుర్తించినట్లు, తగు విచారణ జరిపి, తక్షణం తొలగించాలని జనసేన నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.డి.ఒ. కార్యాలయంలో ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల ఎంఎల్ఎ టెలీకాన్ఫరెన్స్‌లో వైసిపి కార్యకర్తలు, గృహ సారథులతో మాట్లాడుతూ 6000 దొంగ ఓట్లు చేరి ఉన్నాయని, అవి టిడిపి వారివి అయితే తొలగించమని, వైసిపి వారివైతే తొలగించవద్దని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని తెలిపారు. వలంటీర్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ అన్నట్లుగా వలంటీర్లు ప్రజల డబ్బులు జీతాలుగా తీసుకుంటూ, వైసిపి నాయకుల చేతుల్లో ఉండి, దొంగ ఓట్లు చేర్పిస్తూ, వారికి అనుగుణంగా నడుచుకుంటున్నారని ఆరోపించారు. కనుక ఆర్.డి.ఒ. తక్షణం స్పందించి, ఎంఎల్ఎ చెప్పిన దొంగఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పోబ్బా సాయి విఠల్, మన్నెపల్లి రిషికేష్, ఆలా శ్రీనాథ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుంటుపల్లి కృష్ణయ్య, తోకల వెంకటేశ్వర్లు, వెంకయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముగ్గురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి : బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ఆగస్టు 6న జరిగిన 3 హత్యల కేసులో ముగ్గురు హంతకులను కావలి సి.ఐ.రాజేష్, బిట్రగుంట ఎస్.ఐ.శేఖర్, వారిసిబ్బంది శుక్రవారం అరెస్ట్ చేశారని డి.ఎస్.పి. వెంకటరమణ తెలిపారు. స్థానిక డి.ఎస్.పి. కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండబిట్రగుంటలో ఇటీవల మందాటి మౌనిక, మందాటి క్రిష్టయ్య, అంబటి శాంతమ్మలను దారుణంగా చంపిన నిందితులు మందాటి మాల్యాద్రి, మందాటి మౌళిచంద్ర, మందాటి ధనమ్మలను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపామని తెలిపారు. వారినుండి 2 ఇనుపరాడ్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు, వారిని బుడమగుంట క్రాస్ రోడ్డులో కావలి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని వివరించారు.

సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-ఉదయగిరి : సైన్స్‌పై మక్కువ పెంచడానికి సైన్సు ఎగ్జిబిషన్‌ను నిర్వహించినట్లు హెచ్‌ఎం బాల కేశవులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో ఇన్‌స్పైర్ మనాక్‌లో భాగంగా ఈ సైన్సు ఎగ్జిబిషన్‌ను విద్యార్థులతో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుకు సైన్సుపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ టీచర్ ఒ.నారాయణ, షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఓటరు జాబితా సర్వే ప్రక్రియలో భాగంగా బిఎల్‌ఒలు నిర్వహించే హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్‌ను ఆర్‌డిఒ శీనానాయక్ పరిశీలించారు. అనంతరం బిఎల్‌ఒలకు పలు సూచనలు అందజేశారు. తహశీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, బిఎల్‌ఒలు నాగేశ్వరరావు, మణికంఠ, దివ్య, కళ్యాణి, గిరీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి జలదంకి : రాజకీయాలకు అతీతంగా ఓటర్ లిస్టు సర్వే నిర్వహించాలని బిఎల్‌ఒలకు తహశీల్దార్ సిహెచ్.పద్మావతి సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బిఎల్‌ఒలతో సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలన్నారు.

వార్డు సభ్యురాలు రాజీనామా..

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలం లోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని 5వ వార్డ్ మెంబర్ సభ్యురాలు రసూల్ బేగం రాజీనామా చేస్తున్నట్లు ఎంపిడిఒ విజయభాస్కరరావుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీలో వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నానని దానిని ఆమోదించాలని కోరారు.

పిఆర్‌సి చీకటి ఒప్పందాన్ని రద్దు చేయాలి

- ఆత్మకూరులో స్ట్రగుల్ కమిటీ నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జెఎసి పిలుపు ఇచ్చినా.. సమ్మె జరగకుండా జెఎసి నాయకులు చేసుకున్న పిఆర్‌సి చీకటి ఒప్పందాన్ని రద్దుచేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం అన్ని కార్మిక సంఘాల నాయకులతో కలిసి స్ట్రగుల్ జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆత్మకూరు విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. విద్యుత్ జెఎసి నాయకులతో చేసుకున్న వ్యతిరేక ఒప్పందాన్ని రద్దుచేసి తమ సమస్యలు పరిష్కరించకపోతే 17వ తేదీన విజయవాడలోని విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిచ్చి ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జి.వి.శివప్రసాద్, కొండమూరి హజరత్తయ్య మాట్లాడుతూ గత 16 నెలలుగా ఒక పెద్ద ఉద్యమంగా సాగుతుందని తెలిపారు. దాంట్లో విద్యుత్ సమస్యలు ఉన్న అన్ని కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీ ద్వారా దాదాపు 23 సార్లు ప్రభుత్వంతో విద్యుత్ యాజమాన్యంతో చర్చించినట్లు, అయినా ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఇవ్వాల్సిన రాయితీలను కార్మికులకు అమలు చేయాల్సిన ప్రయోజనాలను అందజేసే విషయాలు వెనకబడిందన్నారు. దాంతో జెఎసి మెతక వైఖరి అవలంభించడంతో పసిగట్టిన కార్మికుల పక్షపాతిగా వ్యవహరించలేదని, ఆ జెఎసి కమిటీ నుండి బయటకు రావడం జరిగిందన్నారు. ఆ తర్వాత కలిసి వచ్చే మిత్ర సంఘాలను కలుపుకొని స్ట్రగుల్ కమిటీని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఏర్పాటు చేసిన వెంటనే విద్యుత్తు జెఎసి సమ్మెకు నోటీసు ఇచ్చారని తెలిపారు. ఏ కారణంతో ఏ చీకటి ఒప్పందాలతో ఈ పిఆర్‌సి కార్మిలే కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా ప్రభుత్వంతో ఏకపక్షంగా సంతకాలు చేశారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. కార్మికులకు ఇంజనీర్లకు ఉద్యోగులకు వారి ఆకాంక్షించి అనుగుణంగా పిఆర్‌సి ప్రభుత్వం దృష్టికి తీసుకోలేకపోయిందని తెలిపారు. నిరసనగా ఇవాళ అన్ని స్ట్రగుల్ కమిటీకి బాధ్యత పెరగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఈ చీకటి ఒప్పందంలో జరిగిన పిఆర్‌సి రద్దు చేసే విధంగా పోరాడేందుకు అందరం కలిసి పోరాడదామన్నారు. ఇప్పు డున్న పరిస్థితులు కనుకూలంగా పిఆర్‌సి ఏ పద్ధతిలో చూసిన సరిపోదని ప్రభుత్వ విద్యుత్ యాజమాన్యాన్ని ఇవాళ టమోటా ధర రూ.200 ఆ రకంగా కూరగాయలు నిత్యా వసర సరుకులు వైద్యం ఖర్చులు చదువులు ఖర్చులు ఇంటి అద్దెలు విపరీతంగా పెరగడంతో 8 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం ధర్మమా అని తాము అడుగుతున్నామన్నారు. ఉద్యో గులకు పిఆర్‌సి 48 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని అడుగు తున్న తరుణంలో కార్మికుల ఆవేదనను సానుకూలంగా అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి ట్రేడ్ యూనియన్ కృష్ణారెడ్డి, తెలుగునాడు యూనియన్ ఎస్.వెంకటేశ్వర్లు, బి.ఎస్.పి యూనియన్ కొండయ్య, 327 యూనియన్ ప్రసాద్, ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు ఒసి అసోసియేషన్ త్రివేణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి..

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : 12వ తేదీ నుంచి 19 తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరు పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని గ్రామాల్లోని సమస్యలను ఈ పాదయాత్ర సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల దారులు నానాటికి పెరిగిపోతూ పేదల బతుకు జీవనం కష్టంగా మారిందన్నారు. సిపిఎం నాయకులు షేక్ జానీ బాషా విస్సా స్వామి పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-కావలి

"గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 25వ వార్డు ప్రగతి నగర్‌లో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వార్డు ఇన్‌ఛార్జి నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి - నెల్లూరు సీతారావమ్మ దంపతులు ఘన స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా శుక్రవారం 25వ వార్డులో జరిగిన కార్యక్రమానికి నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి స్వాగత ఏర్పాట్లులో తన సత్తాను చాటారు. ఒక్కసారిగా భారీ ఏర్పాట్లు చేయడంతో పట్టణ రాజకీయ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వార్డుకు వచ్చినప్పటి నుంచి వాయిద్యాలు, గుర్రపుస్వారీలు, కోలాటం, వేద పండితుల మధ్య భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. సాదరస్వాగతం పలుకుతూ ఎంఎల్ఎను వార్డులోకి ఆహ్వానించారు. ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. తెల్లవారు జామునుంచే బాణా సంచా కాల్చి ఎంఎల్ఎపై తనుకు ఉన్న అభిమానాన్ని నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి చాటుకొన్నారు. కార్యక్రమంలో భాగంగా 160వ రోజు 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఎంఎల్ఎ ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డిని అభినందించారు. అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గంధం ప్రసన్నాంజనేయులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, షాహుల్ హమీద్, కుందుర్తి శ్రీనివాసులు, కనపర్తి రాజశేఖర్, పందిటి కామరాజు, నాగేశ్వరమ్మ, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు ఆటో యూనియన్ కార్యదర్శి బర్రె ప్రసాద్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఆటో తిరగబడి శ్రీనివాసులుకు చెవు దగ్గర 13 కుట్లు పడి గాయాల అవడంతో మైపాడు ఆటో యూనియన్ యూనియన్ సభ్యులందరి సహకారంతో రూ.8600 ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఆటో యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

వినతినిస్తున్న దళిత నాయకులు

ప్రజాశక్తి-కావలి

చల్లా యానాది బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు అల్లూరుమండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ మండలంలోని గోగులపల్లి గ్రామం గుంట పక్కన 30 గుడిసెలు చల్లా యానాదులు ఉన్నాయని తెలియజేశారు. వారికి జగనన్న ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వక గుడిసెల్లో నివసిస్తున్నారని తెలియజేశారు. ఈ క్రమంలో 11వ తేదీ వేకువజామున 4.30గంటల ప్రాంతంలో 30 కుటుంబాల వారు వేరుశనగ తీయడానికి కూలి పనులకు వెళ్తూ ఉంటారని తెలియజేశారు. ఈ క్రమంలో గ్రామంలోకి అందరూ వస్తుండగా మానికల మూర్తి అనే అతని ఇంటిలో ఏదో అలజడి ఉందని తిరిగి వెళ్లి చూడగా మంచంపై దాసరి క్రాంతి అనే అతను తన 12 సంవత్సరాల మానికల వందన అని అమ్మాయిపై పడిఉండగా ఆ అమ్మాయి తండ్రి మూర్తి చూసి అతను మంచం కిందకు వెళ్లినారని తెలియజేశారు. ఆ అమ్మాయి నోటిలో గుడ్డలు కూడా పెట్టి ఉన్నాడని అతను వీరందరిని తోచుకుంటూ బయటికి వెళ్లిపోయారని తెలియజేశారు. అతనిపై చట్టపర చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలికపై అత్యాచారయత్నం చేసిన వారిని అరెస్టు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయంపై సిఐ కూడా యానాదులకు న్యాయం చేస్తామని తెలియచేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో యానాది సంఘం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతి, ఎస్‌టి విసిలెన్స్ కమిటీ సభ్యులు చౌటూరి శీను, బాధితుల్కైన 30 మంది సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు.

టిడిపి గెలుపుతోనే మహిళలకు సాధికారత

ప్రజాశక్తి-కావలి

టిడిపి గెలుపుతోనే మహిళలకు సాధికారత వస్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం 3వ వార్డులో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం మహాశక్తి మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. వాకిళ్లకు మహాశక్తి స్టిక్కర్లు అతికిస్తూ టిడిపి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. చంద్రబాబుని గెలిపించుకుంటేనే మహిళలకు సాధికారత చేకూరుతుందని తెలియజేశారు. మహిళల ప్రోత్సాహంతో టిడిపిని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహాశక్తి మహిళా నేతలు కొల్లూరు అశ్విని, గోళ్ల అమర జ్యోతి, రాపూరి రాధమ్మ, తోట వెంకటేశ్వర్లు, అహ్మద్, లక్ష్మయ్య ఉన్నారు.

పర్మిషన్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తంచేస్తున్న ఆటోయూనియన్ నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అనుమతులు లేని ప్రయివేటు బస్సులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఆటో కార్మిక సంఘం, మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.రాజా మాట్లాడుతూ ఇందుకూరుపేట నుండి నెల్లూరు తిరుగుతున్న టౌన్ బస్సులు నారాయణరెడ్డిపేట వరకు పర్మిట్ ఉంటే ఇందుకూరుపేటకు కూడా అనుమతులు లేకుండా తిప్పుతున్నారని తెలిపారు. గతంలో పలుమార్లు ఇందుకూరుపేట ఎస్ఐ, తహశీల్దారు, ఆర్‌టిఒ వంటి సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చినటుల తెలిపారు. కానీ నిబంధనలో అతిక్రమించి బస్సు యజమానులు ఇందుకూరుపేట వరకు తిప్పుతున్నారన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత బస్సులకు ఎక్కడి వరకు పర్మిట్ ఉందో అక్కడ వరకే బస్సులు తిప్పుకోవాలని తెలియజేయజేశారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, దయాసాగర్, వాసు, సిపిఎం మండల నాయకులు మైపాటి కోటేశ్వరరావు, కోనేటి వెంకయ్య, ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి-దగదర్తి

మణిపూర్ ఘటనకు నిరసనగా శుక్రవారం సిపిఎం నాయకులు శాంతియుత ర్యాలీని నిర్వహించారు. మండలంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రం నుంచి వెలుపాడు కోడలి మీదుగా ఊరి చివరన ఉన్న పెట్రోల్ బంకు వరకు ఈ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ హింసకాండకు కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. ఘర్షణలు జరిగి ఇప్పటికీ వంద రోజులు పూర్తయిన కొన్ని గ్రామాల్లో ఘర్షణ వాతావరణం ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో కర్ర పోలయ్య, ఒంటేరు సుధాకర్, గిరి, గోపసాని రమేష్, పెరికల మాల్యాద్రి, చల్లా మాల్యాద్రి, వెంకటరమణయ్య, పార్టీ నాయకులు, ఆశ వాలంటీర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పలుచోట్ల 'అమృత్' వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి - నా దేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని కరటంపాడు గ్రామ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్ హాజరయ్యారు. ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశానికి వారు చేసిన సేవలు గురించి ఎంపిడిఒ వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పునుగుంట రేవతి, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శి అంకయ్య, అరవీడు కార్యదర్శి ప్రసాద్, విఆర్‌ఒ ప్రతాప్, ఉపాధి హామీ ఆత్మకూరు మండల టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ, గ్రామ పోలీస్ సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ ఎసిపోగు బాబు, సచివాలయ వలంటీర్స్, అంగన్‌వాడీ వర్కర్స్, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని తిమ్మసముద్రం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఎన్‌ఆర్ఇజిఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం, ఆజాదిక అమృత్ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, మండల వైసిపి నాయకులు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గండిపాలెం వెంగళరావు నగర్ తదితర పంచాయతీలో నా భూమి - నా దేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఒ మల్లికార్జున మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల మధ్యకు తీసుకొచ్చిందన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని స్మరిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. మాజీ సైనికులను సత్కరించి వారు చేసిన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతి తిరుపతి, మొండ్రు తిరుపతి కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, ఎపిఒ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ రీ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను పక్కాగా వేగవంతం చేయాలని ఆర్‌డిఒ కరుణకుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండలంలో జరుగుతున్న భూ రీసర్వేపై సిబ్బందితో సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అనంతసాగరం, చేజర్ల, ఉదయగిరి మండలాల్లో ఈ రీసర్వే జరుగుతుందన్నారు. ఉదయగిరి మండలంలోని గుడినరవ రెవెన్యూ గ్రామంలో రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసి రైతులకు భూ సంరక్ష కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. మండలంలోని శకునాల పల్లి సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల అటెండెన్స్ మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా శకునాలపల్లి సచివాలయం సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డితో తదితర సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. తహశీల్దారు జగదీష్ బాబు, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయగిరి : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 21, 22వ తేదీల్లో జరిగే ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తాలూకా ఎన్‌జిఒ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మతట్టు శ్రీహరి, షేక్ రియాజ్ పేర్కొన్నారు. శుక్రవారం వారు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం చేపట్టారు. ఉద్యోగులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలిరోజు సమావేశానికి సిఎం జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారన్నారు. నియోజకవర్గం నుంచి ఉద్యోగులు, కార్మికుల పెన్షనర్లు, అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి బిట్రగుంట

స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు శుక్రవారం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలేనికి చెందిన చిరు తోటి కొండయ్య 18వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు చిరు తోటి ప్రభుదాసు, శ్యామ్ సన్, దానియేలు, వారి మనవళ్లు, మనవరాలు ఆదరణ కేంద్రానికి భోజన ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో కొండయ్య కుటుంబ సభ్యులు, ఆదరణ కేంద్రంలోని సభ్యులు తదితరులున్నారు.

ఎస్ఐకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి జలదంకి

నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆదిలక్ష్మికి పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపిపి ఉపాధ్యక్షులు, వైసిపి జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, అన్నవరం నాయకులు గుమ్మిడి రమేష్, చోడవరం నాయకులు వల్లంరెడ్డి నరసారెడ్డిలు ఉన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లిలో మరోసారి దొంగలు రెచ్చిపోయారు. గ్రామశివారులోని చెరువుకట్ట వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో ఉన్న హుండీ డబ్బాను ఎత్తుకెళ్లారు. అందులో ఉన్న రెండు సీసీ కెమెరాలను దుండగులు పగులగొడుతున్న దృశ్యాలు మరో సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. ఉదయాన్నే గమనించిన గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దేవాలయంను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అమ్మవారికి బంగారు నెక్లెస్ బహూకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వెంకటాచలం మండలం, విడంపల్లి గ్రామ వాస్తవ్యులు చల్లా కృష్ణయ్య, రమణమ్మ దంపతులు చల్లా మనోహర్ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 15 గ్రాములు విలువైన బంగారు నెక్లెస్ భక్తితో శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా బుచ్చి మండలం, జొన్నవాడలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు. దాతలను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విజ్ఞానం అందించేలా ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా చరిత్రలో సుమారు రూ.4 కోట్ల 50 లక్షల వ్యయంతో ప్రజలకు ఉల్లాసంతో పాటు విజ్ఞానాన్ని అందించే విధంగా అండర్ టన్నెల్ షిప్ అక్వేరియం ఎగ్జిబిషన్‌ను భారీ స్థాయిలో నగరంలోని ఎస్‌విజిఎస్ గ్రౌండ్, శ్రీ వేణుగోపాల స్వామి కాలేజీ, ఎన్‌టిఆర్ నగర్ దగ్గర్లోని ఏర్పాటు చేస్తున్నట్లు ఎగ్జిబిషన్ ప్రొప్రైటర్ ఎం.రాజారెడ్డి ఎస్.కె.బాబులు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా ప్రజలు చూడని భారీ సముద్ర, నదుల చేపలు అంటే అమెజాన్ నుండి 6 అడుగుల ఆరా ఫైమా చేప, బరువు 160 కేజీలు, 8 కేజీల స్టింగ్ రే, సముద్రంలోని ఎలక్ట్రికల్ ఈల్స్ 5.5 అడుగుల అలికేటర్ గార్స్‌ను టార్ టాయిస్‌లు, ఫ్లయింగ్ ఫిష్‌లు, షార్ప్స్, ఈగల్ ఫిష్‌లు ఆర్వానాలు మొత్తం 2000 నుండి 3000 వరకు చేపలను ఆక్వేరియంలతో పాటు నాలుగు భూగర్భ టన్నెల ద్వారా ప్రదర్శిస్తామని ఒక ఎగ్జిబిషన్ ఎంట్రన్స్‌లోనే రూ.50 లక్షల ఖర్చుతో ఫిరానా ఫిష్ని ఐరన్ ఫైబర్లతో తయారుచేసి నిర్మించామన్నారు. ఎగ్జిబిషన్లోకి వచ్చే సందర్శకులు ఉల్లాసంగా ఉత్సాహంగా తిరిగి వెళతారని తెలిపారు. ఈ ఫిష్ ఎగ్జిబిషన్‌తో పాటు నెల్లూరు జిల్లా ప్రజలు గతంలో చూడని కొత్తరకం 22 ఎమ్యూజ్మెంట్ రైట్స్‌ను స్టాల్స్‌ను తినుబండారాలా షాప్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. విశాలంగా ఉండే ఎస్‌విజిఎస్ గ్రౌండ్స్ (శ్రీ వేణుగోపాల స్వామి కాలేజీ గ్రౌండ్స్) చాలా పెద్దదని దీనిని మొత్తం లైట్లుతో అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఎగ్జిబిషన్ ఉదయం 11 గంటలకే ప్రారంభం రాత్రి 10 క్లోజ్ చేస్తామని తెలిపారు. వచ్చిన సందర్శకులు వర్షాలు వస్తే ఇబ్బంది పడకుండా షెల్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఫిష్లు మీద వాటి పేర్లు కూడా పెడతామని దీనివల్ల విద్యార్థులకు ప్రజలకు వినోదంతో పాటు విజ్ఞానం సమకూర్తుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ప్రజలు ఎన్నిరోజులు ఆదరిస్తారు... అప్పటివరకు ఉంటుందని జిల్లా ప్రజలు తమను ప్రోత్సహించి విజయాన్ని అందిస్తే భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎగ్జిబిషన్ ప్రదర్శిస్తామని ఎం రాజారెడ్డి ఎస్ కె బాబులు తెలిపారు.

మాట్లాడుతున్న ఎగ్జిబిషన్ ప్రొప్రైటర్ ఎం.రాజారెడ్డి, ఎస్‌కె.బాబు

సులభపద్ధతితో బోధించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభతరంలో బోధన చేయాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సర్వరాబాదు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని నిర్వహణకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.